# పత్రికా ప్రకటన

## వి‌ఎంఆర్డిఏ అదనపు కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన డా.మనజీర్ జిలానీ సామూన్

వి‌ఎంఆర్డిఏ, ఫిబ్రవరి 1: వి‌ఎంఆర్డిఏ అదనపు కమిషనర్ గా డా.మనజీర్ జిలానీ సామూన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. వారి సతీమణి, జీవీఎంసీ అదనపు కమిషనర్ తమీమ్ అన్సారియా తో కలసి మర్యాదపూర్వకంగా వి‌ఎంఆర్డిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వర రావును కలిశారు. పుష్ప గుచ్ఛాలతో వారికి మెట్రోపాలిటన్ కమిషనర్ అభినందించి స్వాగతం పలికారు. అనంతరం సెక్రెటరీ ఏ.శ్రీనివాస్, ఎస్.ఈ రామ్మోహన్ రావు, చీఫ్ అర్బన్ ప్లానర్ సురేశ్, ఎస్టేట్ అధికారి లక్ష్మణ మూర్తి చీఫ్ అక్కౌంట్స్ అధికారి హరి ప్రసాద్, ఇతర అధికారులంతా శుభాకాంక్షలు తెలిపారు. 2012 ఐ.ఏ.ఎస్. బ్యాచ్ కు ఎంపికైన నాగాలాండ్ కేడర్కు చెందిన జిలానీ సామూన్ అంతర కేడర్ బదిలీల ద్వారా ఆంధ్ర కు కేటాయించబడి వి‌ఎంఆర్డిఏ లో అదనపు కమిషనర్ గా పోస్టింగ్ ను పొందారు.

ఈ సందర్భంగా అదనపు కమిషనర్ అధికారులనుద్దేశించి స్నేహపూర్వకంగా అందరం కలిసి పనిచే ద్దామని, సమిష్టిగా, సమన్వయం తో పని చేస్తూ సంస్థ అభ్యున్నతికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

జారీ: పిఆర్ ఓ, వి ఎం ఆర్ డి ఏ